క్లుప్తంగా

బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలి

రాయచోటి అర్బన్ : రెజ్లింగ్ క్రీడాకారిణులను బీజేపీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ లైంగికంగా వేధించడం తగదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపు మేరకు మంగళవారం పట్టణంలోని నేతాజీ సర్కిల్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలన్నారు. నిరసన తెలుపుతున్నరెజ్లర్లపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు ఎస్. శ్రీనివాసులు, పుల్లయ్య, సీఐటీయూ నేత ఫయాజ్, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నేత సగీర్, అన్వర్, బీసీ సెల్ అధ్యక్షుడు మస్తాన్, జిల్లా కార్యదర్శి అష్రఫ్, ఇమ్రాన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నేతలు వెంకటేష్, నాగసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోతకు గురవుతున్న భూముల పరిశీలన

సిద్దవటం : కడపాయపల్లె గ్రామ సమీపంలో పెన్నానది వరద నీటితో కోతకు గురవుతున్న భూములను మంగళవారం ఇరిగేషన్ జేఈ వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. వెంకటాయపల్లె నదీ తీరాను ఇసుక క్వారీకి అనుమతులు ఇస్తే మా భూములు కోతకు గురికావని రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అది ప్రభుత్వం పరిధిలోని అంశమని, ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాలని, కోతకు గురవుతున్న భూముల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని ఆయన రైతులకు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు నాగమునిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రామాపురం : మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో 2023 – 24 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గుర్తింపు పొందిన పాఠశాలలో 2021- 22, 2022 – 23 సంవత్సరంలో 5వ తరగతి చదివి ఉండాలని, తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశపరీక్ష ఉంటుందని, 6వ తరగతి నుంచి సీబీఎస్ సిలబస్‌లో ఇంగ్లిష్ మీడియంలో విద్యాభ్యాసం ఉంటుందన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు 01 – 09 – 2009 నుంచి 31 – 08 – 2013 మధ్యలో పుట్టి ఉండాలని, రూ.150లు, ఎస్సీ, ఎస్టీలకు రూ75లు ఫీజును చెల్లించి, 11-06-2023 ఉదయం 10 నుంచి 12 వరకు ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు.

టక్కోలి ఆర్బీకే తనిఖీ


సిద్దవటం : టక్కోలి రైతుభరోసా కేంద్రాన్ని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. నాగరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కియోస్క్ పనితీరును పరిశీలించారు. జీలుగలు, జనుముల విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. జనుములు విత్తనాలు అదనంగా 3 క్వింటాళ్లు అవసరముందని రైతు భరోసా కేంద్రం సహాయకులు వంశీ, శివ ఫణీంద్రలు ఏడీఏ దృష్టికి తీసుకొచ్చారు.

తాగునీటి సమస్య పరిష్కారం


పైప్ లైన్ ఏర్పాటు చేసిన దృశ్యం

ఓబులవారిపల్లె : మంగంపేట పునవాస కాలనీలోని మూడవ వీధిలో తాగునీటి సమస్యను మంగళవారం ఉప సర్పంచ్ కొలూరి మధుసూదన్‌రెడ్డి పరిష్కరించారు. గ్రామంలో తాగునీరు రాక ప్రజలు చాలరోజుల నుంచి ఇబ్బందులు పడుతున్నా ఈ విషయాన్ని సర్పంచ్ మినుగు సుధాకర్ దృష్టికి తీసుకొనివచ్చారు. వెంటనే గ్రామంలో దాదాపు 1400 మీటర్ల మేర కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

మానసిక వికాసానికి గ్రంథాలయాలు దోహదం


పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

సిద్దవటం : విద్యార్థుల మానసిక వికాసానికి గ్రంథాలయాలు దోహదపడతాయని గ్రంథాలయాధికారిణి లక్ష్మీనారాయణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా మంగళవారం సిద్దవటం గ్రంథాలయంలో ఉపాధ్యాయుడు శ్రీహరి సాయి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్, కథలు, పుస్తక పఠనం, ఆటలు ఆడించామన్నారు. మొత్తం 50 మంది వరకు ఈ శిక్షణా శిబిరానికి విద్యార్థులు హాజరయ్యారని ఆమె తెలిపారు.

ఒంటిమిట్టలో..

ఒంటిమిట్ట: మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతుల నిర్వహణలో భాగంగా మంగళవారం 25 మంది విద్యార్థులతో తరగతులు నిర్వహించామని గ్రంథాలయ నిర్వాహకులు సుధాకర్ తెలిపారు. ఉపాధ్యాయుడు నారాయణ రెడ్డి విద్యార్థులకు పుస్తక పఠనం, ఇంగ్లిష్ గ్రామర్ తరగతులు తీసుకున్నారు.

ఎల్లవేళలా జగన్ వెంటే నడుస్తాం

– గడప గడపకు వచ్చిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డితో తమ అభిమానాన్ని పంచుకున్న ఎగువ అబ్బవరం దళితవాడ ప్రజలు


రాయచోటి అర్బన్: పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి


రాయచోటి టౌన్: బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్ : దళితోద్ధారకుడు సీఎం జగనన్న అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 17, 33 వార్డులలో ఆయన గడప గడకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాదలపల్లె, ఎగువ అబ్బవరం దళితవాడ, కటవకింద పాపిరెడ్డిగారిపల్లెలో ఆయన గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అర్హతే ఆధారంగా ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధి అందుతోందన్నారు.

దళితవాడలో ఆత్మీయస్వాగతం

ఎగువ అబ్బవరంలోని దళితవాడ, మాలపల్లెలలో శ్రీకాంత్‌రెడ్డికి ఇంటింటా అపూర్వ స్వాగతాలు లభించాయి. దళితవాడ వాసులు శ్రీకాంత్‌రెడ్డికి గజ మాలలు వేస్తూ, కర్పూర హారతులు పట్టి ఆత్మీయంగా తమ ఇళ్లకు ఆహ్వానించారు. జగనన్న పాలనలో తమకు ఎవరి సిఫారసు లేకుండా సంక్షేమ పథకాల లబ్ధి అందుతోందన్నారు. దళితుల సంక్షేమం, అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషిచేస్తూ దళిత పక్షపాతిగా పేరొందారంటూ శ్రీకాంత్‌రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. దళితులలో ఎవరు పుట్టాలి అని కోరుకుంటారంటూ చంద్రబాబు, దళితులు ఏమి పీకుతారని నారా లోకేష్‌లు తమను అవమానపరుస్తూ మాట్లాడారంటూ వారు గుర్తుచేశారు. తాము ఎల్లవేళలా జగనన్న వెంటే నడుస్తామంటూ శ్రీకాంత్‌రెడ్డితో అన్నారు.

ఎగువ అబ్బవరం..

తమ పిల్లలకు జగనన్న విద్యాదీవెన, వసతిదీవె, అమ్మ ఒడి పథకాలు అందుతున్నాయని జి.సుజాత ఎమ్మెల్యే ఎదుట ఆనందం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య లేకుండా చూస్తామంటూ శ్రీకాంత్‌రెడ్డి దళితవాడ వాసులకు హామీ ఇచ్చారు. రూ. 2లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్‌ను మరింత ఎత్తుకు పెంచాలంటూ ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. పాదలపల్లెకు చెందిన రవీంద్ర తనకు టైలర్లకు చేయూత కింద రూ.10వేలు ఆర్థిక సహాయం అందిందన్నారు. వైఎస్ఆర్ బీమా కింద తమ కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థికసహాయం ప్రభుత్వం అందించిందని ఎం. శ్రీనివాసులు ఎమ్మెల్యేతో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం కటవకింద పాపిరెడ్డిగారిపల్లెలో పర్యటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, కౌన్సిలర్ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, కౌన్సిలర్‌లు చంద్రశేఖర్, జ్యోత్స్న, మదనమోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, వైఎస్ఆర్‌సీపీ నేతలు గోపాల్‌రెడ్డి, బేపారి మహమ్మద్‌ఖాన్, కొలిమి చాన్‌బాషా, గువ్వల బుజ్జిబాబు, నేలపాటి వెంకటేష్, అన్నాసలీం, గోపాల్ రెడ్డి, ఖాదర్‌వలీ, అయ్యవారురెడ్డి, నేలపాటి వెంకటేష్, అన్నా సలీం, ఖాదర్‌వలీ, మాజీ కౌన్సిలర్ రామయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరలకే నాణ్యమైన ఉత్పత్తులు

మెప్మా అర్బన్ మార్కెట్‌లో తక్కువ ధరలకే నాణ్యమైన ఉత్పత్తులు లభిస్తాయని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాత బస్టాండులోని జగనన్న మహిళా మార్ట్ ప్రాంగణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ను ఆయన మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషాతో కలసి శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేత అన్నా సలీం, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయాల ప్రతిబింబమే గ్రామీణ క్రీడలు

రాయచోటి టౌన్ : మన సంస్కృతి, సాంప్రదయాలకు ప్రతి బింబంగా గ్రామీణ క్రీడలు నిలుస్తాయని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి రూరల్ పరిధిలోని గుంటిమడుగు గ్రామంలో అంకాలమ్మ తిరునాలను ఘనంగా నిర్వహించారు. మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తిరునాలలో ఎద్దులతో బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులతో పాటు నగదు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో రాయచోటి మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, మండల బీసీ నాయకులు పల్లపు రమేష్, మాజీ సర్పంచ్ ఖాదర్ వలి, రమణారెడ్డి, బాబుల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాలివీడులో జోరువాన



గాలివీడు : గాలివీడులో మంగళవారం సాయంత్రం భారీగా ఉరుములు, మెరుపులు మధ్య భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. కాసేపు రోడ్లపై వర్షపునీరు చేరడంతో రాకపోకలు స్తంభించాయి. దీంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. గాలులతో మామిడితోటలలో మామిడి కాయలు రాలిపోవడంతో రైతులు నష్టపోయారు. వర్షానికి వాతావరణం చల్లబడింది. పలు చోట్ల విద్యుత్ స్తంభాలు నెలకు ఒరిగాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పర్యాటక పోలీస్‌స్టేషన్ పరిశీలన


రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ ఎం.డి.షరీఫ్

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట పర్యాటక పోలీస్‌స్టేషన్‌ని మంగళవారం కడప డీఎస్పీ ఎం.డి. షరీఫ్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీసులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఒంటిమిట్టలో పాడుబడిన పోలీస్ క్వాటర్స్‌కు వెళ్లి భవనాలను పరిశీలించారు. ఈయన వెంట ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, ఎస్ఐ మధుసూదన్‌రావు, స్థానిక పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఉపాధి పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు


మాట్లాడుతున్న డ్వామా పీడీ ఎం.సి.మద్దిలేటి

రైల్వేకోడూరు : ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించే విధంగా పనులను గుర్తించాలని అన్నమయ్య జిల్లా డ్వామా పీడీ ఎం.సి.మద్దిలేటి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం పైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల నిర్వహణపై నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు హాజరయ్యారు. డ్వామా పీడీ మద్దిలేటి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు కూలీలు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పనులపై నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకంలో కూలీల పనిరోజులను పూర్తయ్యే విధంగా చేయాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని సిబ్బందిని ఆదేశించారు. తమకు నిర్దేశించిన పనిదినాలు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 36 కోట్లు రుపాయలు రావాల్సి ఉండగా ప్రస్తుతం 16 కోట్లు రుపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని మిగిలిన డబ్బులు త్వరలోనే మంజూరవుతాయన్నారు. గ్రామాలలో సరిపడా పని ఉండి, పనిచేసే జాబ్ కార్డుదారులు ఉండి లక్ష్యం మేరకు పనిదినాలు పూర్తికాకపోవడం సిబ్బంది నిర్లక్ష్యంగానే పరిగణించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతివారం సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి పనులపై అవగాహన కల్పించాలన్నారు. ఏపీఓలు, ఎంపీడీఓలు తరుచుగా గ్రామాలను సందర్శించాలన్నారు. సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వవిప్ కొరముట్ల మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వాటిని పూర్తి చేసేందుకు మీరంతా కృషి చేయాలన్నారు. కేవలం అగ్రికల్చర్‌పైనే కాకుండా అన్నింటిపై దృష్టి పెట్టాలని సూచించారు. మామిడిపై ఎక్కువ దృష్టి పెట్టండని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలనే అంశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఎంపీపీ భవాని, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జెట్పీటీసీ రత్నమ్మ, ఏపీఓ ఉమామహేశ్వర్‌రావు, వెంకటరెడ్డిపల్లె సర్పంచ్ హరిక్రిష్ణారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, ఎంపీడీఓ నాగార్జున, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, చంద్రశేఖర్, గోపి, సుబ్బయ్య, ఐదు మండలాల ఏపీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు బాసటగా నిలవండి

– సంక్షేమ ప్రభుత్వాన్ని దీవించండి
– బాలానగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వవిప్ కొరముట్ల


సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కోడూరు – 1 సచివాలయం పరిధిలోని 17వ వార్డు బాలానగర్‌లో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ ఎటువంటి అవినీతికి తావులేకుండా తమకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజల అశీస్సులు పుష్కలంగా ఉన్నాయన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే కాకుండా మీకు అందరికీ తోడు నీడగా నిలుస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మీరంతా బాసటగా నిలవాలని, ఆయనకు మీ అందరి దీవెనలు, ఆశీర్వాదాలు అందజేయాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అన్నను చేయాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం నాడు – నేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. గతంలో ఏదైనా ఒక పథకంలో లబ్ధి పొందాలంటే కాళ్లు అరిగేలా కార్యాలయాలు, నాయకులు చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితులు లేవన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా, అర్హత ఉండి ఏ సంక్షేమ పథకం అందకపోయినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచ్ శివయ్య, ఉప సర్పంచ్ తోట శివసాయి, ఏపీటీడీసీ డైరెక్టర్ మందల నాగేంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, జెట్పీటీసీ రత్నమ్మ, పట్టణ అధ్యక్షుడు సీహెచ్.రమేష్, ఎంపీటీసీ సుబ్రమణ్యం, ఆంజనేయులు, రౌఫ్, రత్తయ్య, వైఎస్ కరీముల్లా, బండారు మల్లికార్జున, జనార్ధన్‌రాజు, ముజీబ్, మస్తాన్‌బాషా, ఇర్ఫాన్ నవాబ్, దాడిశెట్టి సిద్దు, ఎంపీడీఓ నాగార్జున, వినోద్‌ఖన్నా, రాజారెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధృవీకరణ పత్రాల పంపిణీ

ఓబులవారిపల్లె : ఏపీఎండీసీ ఫౌండేషన్, ఎం జంక్షన్, టైమ్స్ ఆఫ్ ఎంప్లాయిస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధే లక్ష్యంగా నెలరోజులపాటు మంగంపేటలో ఉచితంగా శిక్షణ తరగతులను నిర్వహించారు. బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగలు పొందే విధంగా శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తయిన యువతకు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మంగళవారం ధృవీకరణ పత్రాలను అందజేశారు. అలాగే ప్రైవేటు బ్యాంకుల్లో సెలెక్ట్ అయిన వారికి అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మినుగు సుధాకర్, ఏపీఎండీసీ సీపీఓ సుదర్శన్‌రెడ్డి, అధికారులు బెనర్జీ, వి.రమణయ్య, సీఎస్ఆర్ అధికారి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

రాజంపేట : జిల్లాపరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని రాజంపేట తాలుకా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు, సీహెచ్ఓ అండ్ ఎంపీహెచ్ఓ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పిల్లిపిచ్చయ్య పిలుపునిచ్చారు. మంగళవారం రాజంపేట ఏరియా హాస్పిటల్ కంటివైద్య నిపుణరాలు డా.ప్రశాంతితో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11న ఆకేపాటి ఎస్టేట్‌లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని భారతి హాస్పిటల్ ప్రముఖ కంటి వైద్యనిపుణులు డా.స్వరూపారాణి పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. ఆపరేషను చేసుకొనే ఉద్దేశం ఉన్న పేదలు మాత్రమే రావాలన్నారు. ఉచిత భోజనం, రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకోదలిలచిన వారు జబ్బి వెంకట రెడ్డి (8500615294), రిటైర్డ్ సీహెచ్ఓ (9989500740) నంబర్లలో సంప్రదించాలన్నారు. సలహాలు, సూచనలకు కంటివైద్యనిపుణులు డా.చంద్రశేఖర్‌రెడ్డి (9440972960) నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మహాభారత యజ్ఞానికి స్పందన

రామాపురం : మండల కేంద్రంలో గత 15 రోజులుగా జరుగుతున్న మహాభారత యజ్ఞానికి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ మహాభారతయజ్ఞాన్ని వింటూ వీక్షిస్తున్నారు. యజ్ఞంలో వివిధ ఘట్టాలను హరికథ రూపంలో తిరుపతికి చెందిన సీతాలక్ష్మి వివరించగా లక్కిరెడ్డిపల్లెకు చెందిన శ్రీ వెంకటేశ్వర నాట్య మండలి వారు వేషాల రూపంలో రాత్రి సమయంలో అలరింపజేస్తున్నారు.

మాజీ సర్పంచ్ మృతి


చౌడవరం శంకరయ్య (ఫైల్)

ఓబులవారిపల్లె : మంగంపేట మాజీ సర్పంచ్, సీపీఐ సీనియర్ నాయకుడు చౌడవరం శంకరయ్య(70) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. ఈయన సీపీఐ తరపున, ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసి నిర్వాసిత కుటుంబాల పక్షాన ఉండి పోరాటాలు చేశారు. శంకరయ్య మృతిపట్ల నియోజకవర్గ ప్రజలు, సీపీఐ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలు మంగంపేట కాపుపల్లి అరుంధతివాడ గ్రామంలో బుధవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

చిన్నారులలో భక్తిభావం పెంపొందించాలి


నృత్యం చేస్తున్న విద్యార్థులు

రాజంపేట రూరల్ : చిన్నారులలో దేశం పట్ల, దైవం పట్ల భక్తిభావం పెంపొందించేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి కోరారు. స్థానిక తోట కల్యాణ మండపంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సమరసత బాల వికాస్ కేంద్రాల వార్షికోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ చిన్నారులలో భక్తి భావం పెంపొందే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమరసత ఫౌండేషన్ ప్రతినిధులు గొప్ప దేశ భక్తులని కొనియాడారు. కార్యక్రమంలో సమరసత ఫౌండేషన్ ప్రతినిధులతోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు పి.విశ్వనాథరెడ్డి, దండు గోపీ, దాసరి పెంచలయ్య, ఎ.సౌమిత్రి, తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి.

పరుగు పందెంలో బంగారు పతకం


దరహాస్

రామాపురం : గోవాలో జరుగుతున్న యూత్ గేమ్స్ కౌన్సిల్ ఇండియా ఇంటర్నేషనల్‌లో 100 మీటర్ల పరుగు పోటీలో అండర్ – 11 విభాగంలో బాలిశెట్టి దరహాస్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతాకం కైవసం చేసుకున్నాడు. దరహాస్ మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ గువ్వలచెరువు కొత్తపల్లెకు చెందిన రవితేజ కుమారుడు దరహాస్, కడప ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్నారు. బంగారు పథకాన్ని కైవసం చేసుకున్న దరహాస్‌ను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కూలీలకు సదుపాయాలు కల్పించండి


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న శ్రీనివాస్


లక్కిరెడ్డిపల్లె : జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు వేసవిలో మజ్జిగ, మంచినీరు, మెడికల్ కిట్లు ఇవ్వాలని నియోజకవర్గ సీపీఐ ప్రధాన కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం దిన్నెపాడు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం కూలీలతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధన పేరుతో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలను కలవరపెడుతోందన్నారు. కొత్త నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. కూలీలకు ఏడాదిలో 200 రోజులు పని కల్పించి ఇప్పుడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఒకరోజు కూలీ రూ. 600లు ఇవ్వాలని తెలిపారు. వేసవికాలం పనిచేసే ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు, మజ్జిగ, మంచినీరు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధి కూలీలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

గాయపడిన వ్యక్తిని రక్షించేవాడే 'గుడ్ సమరిటన్'


మాట్లాడుతున్న డీఎస్పీ మహబూబ్ బాషా

రాయచోటి టౌన్ : ఎక్కడైనా అనుకోని సంఘటనలో ప్రమాదానికి లోనై రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని రక్షించేవాడే గుడ్ సమరిటన్ (రక్షకుడు)ని రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషా అన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో వాహనాల తనిఖీ జిల్లా అధికారి శాంతకుమారి ఆదేశాల మేరకు గుడ్ సమరిటన్‌లకు రక్షణ, ప్రోత్సహకాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి డీఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో ఎక్కడైనా గాయపడిన వారు కనిపించగానే ఆ సంఘటనతో సంబంధం లేకపోయినా ఎలాంటి లాభాపేక్ష లేకుండా సహాయం చేసేవారినే గుడ్ సమరిటన్ అంటారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రమాదాల్లో గాయపడిన వారిని రక్షించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలో గాయపడిన వారిని కాపాడిన వారికి తగిన ప్రోత్సాహం అందిస్తున్నట్లు చెప్పారు.అనంతరం గుడ్ సమరిటన్‌లుగా గుర్తించిన వై. రామాంజనేయులు, పి. శ్రీనివాసులు (108) డ్రైవర్‌లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్‌రఫీ, రాయచోటి వాహనాల తనిఖీ అధికారులు సుబ్బరాయుడు, అనిల్ కుమార్, ట్రాన్స్‌పోర్ట్ పోలీస్ రామాంజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్చి ఆవిష్కరణ



రామాపురం : యర్రమరెడ్డిగారిపల్లె క్రాస్ రోడ్డు వద్ద దర్గా స్వామీజీ, నారాయణస్వామి ఆలయం నిధులతో సుమారు రూ.30లక్షలతో నిర్మించిన ఆర్చిని మంగళవారం లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ప్రారంభించారు. మాట్లాడుతూ ఆర్చిని నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆర్చిని నిర్మించిన నారాయణస్వామి ఆలయం ధర్మకర్త సీతారాంరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి, చిన్నరెడ్డి, వెంకటేశ్వర, శ్రీకాంత్ రెడ్డి, గంగిరెడ్డి, చలమారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు వేగవంతం చేయండి


మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ విజయ్ రెడ్డి

పెనగలూరు : మండలంలోని సచివాలయ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని మండల వైస్ ప్రెసిడెంట్ కొండూరు విజయ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సచివాలయాలు ఉన్నాయని, సచివాలయ పరిధిలో రైతు భరోసా, సచివాలయ భవనం, హెల్త్ సెంటర్ భవనాలను పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే ఎం బుక్కులు రాసి బిల్లులు సిద్ధం చేయాలన్నారు. పనులు పూర్తి కాగానే ప్రభుత్వం ఆలస్యం లేకుండా బిల్లులు చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఈ బాలనరసింహులు, ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దార్ శ్రీధర్ రావు, ఏఈ గంగులయ్య, సచివాలయ భవన కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకోవాలి

రాయచోటి అర్బన్ : విద్యార్థులు మూఢ నమ్మకాలను వదలి శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజశేఖర రాహుల్ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో జరుగుతున్న వేసవి వినోదం కార్యక్రమాన్ని మంగళవారం ఆయన సందర్శించారు.

ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. వేసవిలో ఆరోగ్యానికి హానికరమైన కూల్ డ్రింక్స్‌ను తాగడం మానుకోవాలంటూ కోరారు. కొబ్బరి నీరు, మజ్జిగ లాంటి సహజ పానీయాలు సేవించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన 'వేసవి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి' అనే కరపత్రాన్ని విడుదల చేశారు. జేవీవీ నేత చక్రపాణి విద్యార్థులకు మొక్కల భాగాలను చూపిస్తూ వాటి పనితీరును విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్‌అధికారి ఓబులరెడ్డి, జెవివి నేత ఆంజనేయులు, మధుసూదనరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పుష్పయాగం

ఈటమాపురం గుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం పుష్పయాగం నిర్వహించారు. ఆలయ ట్రస్టు చైర్మన్ బత్తిన తిరుపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్దగుండాల్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బెంగుళూరు నుంచి పుష్పాలను తీసుకువచ్చారు. తిరుమల, తిరుపతి నుంచి వేదపండితులు ఈ పుష్పయాగాన్ని జరిపారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు ఆలయంలో యజ్ఞం, హోమాలు జరిపారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది.

– పెనగలూరు


పుష్పాలతో శోభాయమానంగా కనిపిస్తున్న లక్ష్మీనారసింహుడు